# యువత మేల్కోండి
# తేనెపూసిన కత్తులతో జాగ్రత్త..

- అశ్వారావుపేటలో దారుణం,,మైనర్ బాలికను ఎరగా వేసి యువకుడికి వల
- పంచాయతీ పేరుతో వసూళ్ల దందా?
- తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేయకండి




నవతరం ప్రతినిధి, ఖమ్మం భద్రాద్రి జిల్లానేటి సమాజంలో యువత అడుగడుగునా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. కన్నవారి కలలను నిజం చేయాల్సిన వయసులో, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు, తెలియని వ్యక్తులపై నమ్మకం పచ్చని జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నాయి. ముఖ్యంగా కొందరు తల్లిదండ్రులు తమ స్వార్థం కోసం కన్నబిడ్డలనే ఆయుధాలుగా మార్చుకుని యువకులకు వల వేస్తున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. ఇటువంటి విస్తుపోయే సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలంలో వెలుగుచూసింది.

**అతిథి మర్యాదలతో ఆరంభం..**

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. కొందరు వ్యక్తులు యువకులను టార్గెట్ చేసుకుని ఇంటికి ఆహ్వానించడం, భోజనాలు పెట్టడం, నిద్రించడానికి వసతి కల్పించడం వంటి పద్ధతులతో ఆకర్షిస్తున్నారు. యువకుడు ఆర్థికంగా వెనుకబడి ఉంటే పంచాయతీల పేరుతో బెదిరించి డబ్బులు వసూలు చేయడం, ఒకవేళ ధనికుడైతే పెళ్లి పేరుతో అంటగట్టడం వీరి ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

మైనర్ బాలికతో 'రుచి' చూపించి,

అశ్వారావుపేటలో జరిగిన తాజా ఘటనలో కనీసం 18 ఏళ్లు నిండని (17 ఏళ్ల) మైనర్ బాలికను ఎరగా వాడుకున్నట్లు తెలుస్తోంది. సదరు బాలికను ఓ యువకుడికి పరిచయం చేసి, తమ ఇంట్లోనే పెళ్లి చేసినట్లు నాటకమాడి, ఆపై ఏమీ తెలియనట్టుగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టించారు. చట్ట ప్రకారం మైనర్ బాలికతో ఇటువంటి చర్యలకు పాల్పడటం తీవ్రమైన నేరం.

**పోలీసుల జోక్యం అవసరం.**

మైనర్ బాలికల విషయంలో ఇటువంటి అకృత్యాలు జరుగుతున్నప్పుడు పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషయం కాదు, సమాజంలో పెరుగుతున్న ఒక ప్రమాదకరమైన ధోరణి.

యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకండి. ఎవరో పిలిచి భోజనం పెడుతున్నారని, మర్యాదలు చేస్తున్నారని నమ్మి వారి ఉచ్చులో పడకండి. ఆడువారి పొలంలో చిక్కి జీవితాలను పాడుచేసుకోకండి.

ఇలాంటి మోసపూరిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతగల పౌరులుగా ఇటువంటి సంఘటనలు కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని 'నవతరం' కోరుతోంది.

# కులమతాలకతీతంగా కలిసిమెలిసి ఉండాలి

**రోడామేస్త్రి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమస్తా మధుసూదన్**





కుత్బుల్లాపూర్, నవతరం: లెనిన్ నగర్ మస్జీద్ ఈ క్కుబా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈద్ ఉల్ ఫితర్ ఒక కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిజేశారు 279 రోడమేస్త్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుమస్తా మధుసూదన్. సమాజంలో ఐఖ్యత శాంతి సమరస్యం తో, సోదర భావాన్ని కలిగి ఉండలని దేశ శ్రేయస్సు, అభివృద్ధి కొరకు మనమందరం కూడా ఒకటిగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నన్ను ఆహ్వానిచ్చిన మస్జీద్ ఈ క్కుబా కమిటీ ప్రెసిడెంట్ అధిల్ భాయ్ కు సోదరులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రజాక్, షైక్ బషీర్, మొయిన్, కమిటీ సభ్యులు అందరికి ప్రత్యేక ధన్యవాదములు అన్నారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ మాజీ కార్పొరేటర్ జగన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ రాజరెడ్డి, కాంగ్రెస్ యువనాయకులు శ్యామ్, స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ప్యారడైజ్ నుంచి కాయడు లోహర్ లుక్ విడుదల

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com